ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 16.05.2025 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సిందూర్ తో  భారత సైన్యం, ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో కొత్త చరిత్రను లిఖించిందని  కేంద్ర మంత్రి G కిషన్ రెడ్డి అన్నారు.
2. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యను మండల స్థాయిలోనే పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
3. మిస్ వరల్డ్ పోటీదారులు ఈ ఉదయం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిని సందర్శించి దేశ, విదేశాల రోగులకు అందుతున్న చికిత్స గురించి తెలుసుకున్నారు.
4. రాష్ట్రంలో నేడు, రేపు పలు జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

Kishan Reddy - PC:.
ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పినట్లు కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి G కిషన్ రెడ్డి చెప్పారు. దిక్కు తోచని పరిస్థితుల్లో పాకిస్తాన్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తాత్కాలికంగానే అగినట్లు మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ లో ఈ రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్ తో భారత సైన్యం ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో కొత్త చరిత్రను లిఖించిందని అన్నారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా 9 ఉగ్రవాద స్థావరాలను, పాకిస్తాన్ సైన్యం మౌలిక సదుపాయాలను ధ్వంసం దాదాపు వంద మంది ఉగ్రవాదులను అంతం చేసిందని చెప్పారు. భారత సైనిక పాటవాన్ని అభినందించేందుకు సైనికులకు సంఘీభావం ప్రకటించేందుకు రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న తిరంగా యాత్ర లో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

MSL

కిషన్ రెడ్డి -క్రీడలు:
అంతకుముందు ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో, GHMC పరిధిలో ఉన్న ప్రభుత్వ ఖాళీ ప్రదేశాలను క్రీడలకు వినియోగించేలా పరిరక్షించాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఖాళీ ప్రదేశాలను అమ్మకానికి పెట్టకుండా, యువత, విద్యార్థుల క్రీడాఅవసరాల కోసం వినియోగించుకునెలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఖాళీ స్థలాలను ఆక్రమించుకోకుండా గట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకు కాలనీ రెసిడెన్షియల్ సంఘులూ, బస్తీ కమిటీలు జాగ్రత వహించాలని సూచించారు. హైదరాబాద్ లోని ముషీరాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అండర్ 14 క్రికెట్ పోటీలను కిషన్ రెడ్డి ప్రారంభించారు.

(SoundByte-కిషన్ రెడ్డి)

MSL

పొంగులేటి-భూ భారతి

భూ భారతి చట్టం ద్వారా న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే భూ సమస్యను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ రోజు నిర్మల్ జిల్లా కుంటాల మండలంలో భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పాల్గొని మాట్లాడారు.

(బైట్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి)

(పిటిసి నిర్మల్ జిల్లా)

మిస్ వరల్డ్

మిస్ వరల్డ్ పోటీదారులు ఈ రోజు మూడు బృందాలుగా ఏర్పడి మూడు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వివిధ దేశాలకు చెందిన 40 మంది పోటీదారులతో కూడినఒక బ్రుందం వైద్య పర్యాటకంలో భాగంగా ఈ ఉదయం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిని సందర్శించింది. ఆసుపత్రిలో దేశ, విదేశీ రోగులకు అందిస్తున్న వివిధ చికిత్సల గురించి పోటీదారాలు తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న చిన్నారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రం ప్రపంచానికి తన ఆధునిక వైద్య రంగాన్ని పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంకో బ్రుందం మహబూబ్ నగర్ జిల్లాలోని చరిత్రాత్మక పిల్లలమర్రిని సందర్శిస్తుంది. మరో బ్రుందం హైదరాబాద్ శివారులోని ఎక్స్పీరియం ఎకోటూరిజం పార్కును సందర్శించనుంది.

(డెస్క్)

సరస్వతీ పుష్కరాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర క్షేత్రం త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన నదీ జలాల్లో పుష్కర స్నానం ఆచరిస్తున్నారు. నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్కర స్నానంలో పాల్గొన్నారు.

(డెస్క్)

ఎల్లంపల్లి ప్రాజెక్టు-బర్డ్స్ వాచ్

మంచిర్యాల జిల్లా అటవీ శాఖ అధికారులు హాజీపూర్ పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద ఈ రోజు ఉదయం బర్డ్స్ వాచ్ నిర్వహించారు. ప్రాజెక్టు నీరు, చెట్లపై ఉండే పలు రకాల పక్షులను వీక్షించారు. 23 రకాల పక్షులు ప్రాజెక్టు వద్ద ఆవాసం ఉన్నట్లు గుర్తించామని లక్షెట్టిపేట రేంజ్ ఆఫీసర్ సుభాష్ తెలిపారు.

(పిటిసీ, మంచిర్యాల జిల్లా)

సంగారెడ్డి-మ్యాంగో ఫెస్టివల్

రాష్ట్ర ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో ఈరోజు సంగారెడ్డిలో మ్యాంగో ఫెస్టివల్ నిర్వహిస్తోంది. సంగారెడ్డి ఫల పరిశోధన కేంద్రం పరిశోధనలు చేసి ఆవిష్కరించిన సరికొత్త మామిడి రకాలను ప్రదర్శనలో ఉంచారు. ఈ సదస్సులో మామిడి రైతుల సమస్యలు, మార్కెటింగ్ అవకాశాలుతో పాటు మామిడిలో సరికొత్త పరిశోధన వివరాలను వెల్లడించారు.

(SANGAREDDY PTC )

అవార్డు- సీవీ ఆనంద్

వరల్డ్ పోలీస్ సమ్మిట్ WPS–2025లో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీ.వి. ఆనంద్‌కు ప్రతిష్టాత్మక ఎక్సలెన్స్ ఇన్ యాంటీ-నార్కోటిక్స్ అవార్డు లభించింది. దుబాయ్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ఆనంద్ ఈ పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ H-NEW నగరంలో మాదకద్రవ్యాల రవాణా, వినియోగ నివారణలో అనుసరిస్తున్న కట్టుదిట్టమైన చర్యలు, అవగాహన కార్యక్రమాలు, మూడు సంవత్సరాలుగా గణనీయంగా నేరాల తగ్గుదల వంటి అంశాలు ఈ అవార్డుకు కారణమయ్యాయి. దుబాయ్ పోలీస్ ఆఫీసర్స్ క్లబ్లో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో, వరల్డ్ పోలీస్ సమ్మిట్ కమిటీ ఆనంద్‌ను ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో 138 దేశాల నుంచి పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి పోటీలో ఈ గౌరవం లభించడం, H-NEW సమర్థత, అంకితభావం, వినూత్న పద్ధతులకు నిదర్శనమని పేర్కొన్నారు.

ఎంఎస్ఎల్

వాతావరణం

రాష్ట్రంలో ఈ రోజు, రేపు  పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కరిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.  ఉరుములు, మెరుపులు, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు కూడా వీస్తాయని అంచనా వేసింది. ఈ మేరకు నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పేద్దపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. అలాగే, వచ్చే మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3నుంచి 5 డిగ్రీల సెల్సియస్ మేర తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

(డెస్క్)

కొత్తగూడెం- ఉపాధ్యాయుల శిక్షణ-బైట్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని ఆనందఖని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ తరగతులు నాలుగో రోజు కొనసాగుతున్నాయి. సులభమైన బోధన పద్ధతులతో పాటు డిజిటల్ టీచింగ్ పై రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన సబ్జెక్టు నిష్ణాతులు జిల్లా నుంచి ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు మెలకువలు శిక్షణ యిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి తెలిపారు.

(సౌండ్ బైట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి)

పిటిసి భద్రాద్రి కొత్తగూడెం

వనపర్తి- ఆపరేషన్ సిందూర్

ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారతదేశ త్రివిధ దళాలు ఉగ్రవాద చర్యలను తిప్పి కొట్టడంలో విజయవంతం అయ్యాయని వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయకర్త అర్.రాజేందర్ కుమార్ అన్నారు. ఉగ్రవాదాన్ని పోషిస్తున్న దేశాలకు ఈ ఆపరేషన్ ఓ హెచ్చరికగా పరిగణించవచ్చని ఆకాశవాణి తో చెప్పారు.

(బైట్ రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయకర్త అర్.రాజేందర్) (పిటిసి   వనపర్తి జిల్లా )

మంచిర్యాల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సస్పెన్షన్

విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు మంచిర్యాల జిల్లా కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని జన్నారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్ సస్పెండ్ చేసి, జన్నారం డిప్యూటి రేంజ్ ఆఫీసర్ తిరుపతికి మెమో జారీచేసినట్లు మంచిర్యాల ఎఫ్డీపీటీ శాంతారాం ఒక ప్రకటనలో తెలిపారు. అభయారణ్యంలోని జన్నారం అటవీ బీట్ లోని కొత్తూరుపల్లి సమీప రిజర్వ్ ఫారెస్ట్ లో అటవీ భూముల సంరక్షణలో ఇద్దరు అధికారలు నిర్లక్ష్యం వహించడంతో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

పిటీసీ, మంచిర్యాల జిల్లా

వనపర్తి-తాసిల్దార్ బదిలీలు

రాష్ట్ర భూ పరిపాలన శాఖ చేపట్టిన తాసిల్దార్ బదిలీల్లో భాగంగా వనపర్తి జిల్లా లోని పెబ్బేరు తాహశిల్దారుగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ జోగులాంబ గద్వాల్ జిల్లాకు బదిలీ అయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న తాహశిల్దార్ శాంతిలాల్ ను వనపర్తి జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయ్యాయి. ఎన్నికల దృశ్య గత సంవత్సరం బదిలీపై వెళ్లిన తాసిల్దార్లను పూర్వ స్థానాలకు బదిలీ చేశారు.

పిటిసి వనపర్తి జిల్లా

జనగామ ఇంటర్ -దరఖాస్తులు

ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరంలో కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్ ప్రవేశానికి రేపటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు జనగామ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విక్రమ్ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపా రు. ఈ ఏడాది పదో తరగతిలో ఉత్తీర్ణులై 7 జీపీఏ సాధించిన విద్యార్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.

(పీటీసీ, జనగామ జిల్లా)

నల్లగొండ- కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

నివాస ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కా ప్రాంతంలో పోలీసులు ఈ తెల్లవారు జామున కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 500 నివాసాలు పరిశీలించి సరైన పత్రాలు లేని 165 వాహనాలు, నాలుగు ఆటోలతో పాటు గంజాయి చాక్లెట్లు, రెండు హుక్కా పార్ట్, ఒక ఎయిర్ గన్ సీజ్ చేసినట్టు ఎస్పీ తెలిపారు. జార్ఖండ్,ఉత్తర ప్రదేశ్,బీహార్ రాష్ట్రాలకు చెందిన 150 అనుమానితులను గుర్తించినట్టు వెల్లడించారు.

(పిటిసి నల్లగొండ జిల్లా)